**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 22 మార్చి, 2023.**

**శ్రీయుత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) గారికి,**

ఆంధ్రప్రదేశ్,

మంగళగిరి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)కి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీస్ కార్యదర్శి**

**విషయం :** **కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో దళితవాడపై దాడిచేసి, నడిపల్లి రాము అనే యువకుడిని హత్య చేసిన అగ్రకుల దురహంకారులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ...**

**అయ్యా!**

కాకినాడ జిల్లా తొండంగి మండలం తొండంగి గ్రామానికి చెందిన దళిత యువకుడు నడిపల్లి రాము ని శృంగవృక్షం గ్రామంలో మార్చి 21వ తేదీ రాత్రి దాడిచేసి హత్యచేసిన అగ్రకుల దురహంకారులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో జరుగుతున్న గ్రామ దేవత జాతరకు వెళ్ళిన దళిత యువకులపై కులదురహంకారంతో దాడి చేయడమేగాకుండా దళిత పేటలోకి వెళ్ళి ఇళ్ళలో ఉన్నవారిపై దాడి చేసి అనేక మందిని గాయపరిచారు. ఈ దాడిలో దళిత యువకుడు నడిపల్లి రాము మరణించాడు. నేడు గ్రామంలోని దళితులు భయకంపితులై బ్రతుకుతున్నారు. దాడికి నాయకత్వం వహించిన ముఖ్యుల్ని ఇంత వరకూ అరెస్టు చేయలేదు. కేసును నీరుగార్చే ప్రయత్నం జరుగుతోంది.

బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, గాయపడిన వారికి మెరుగైనవైద్యం అందించాలని, పల్లెలో పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మరణించిన రాము కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించాలి. రెండు ఎకరాలు భూమి, ఉద్యోగం, ఇంటి స్థలం, ఇల్లు కట్టి ఇవ్వాలి. ఇతర బాధితులకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి. దళిత వాడకు రక్షణ కల్పించాలి.

రాష్ట్రంలో అనేకచోట్ల దళితులపై దుర్మార్గమైన దాడులు కొనసాగుతున్నాయి. పోలీసులు దళితులకు రక్షణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. తక్కువ సెక్షన్‌లతో కేసులు నీరుగారుస్తున్నారు. ఇటువంటి చర్యలు పునావృతం కాకుండా దళితులకు రక్షణ చర్యలు తీసుకోవాలని జస్టిస్‌పున్నయ్య కమీషన్ సిఫార్సుల ప్రకారం కలెక్టర్, ఎస్పీలు శృంగవృక్షం గ్రామాన్ని సందర్శించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీరు వ్యక్తితంగా శ్రద్ధపెట్టి బాధితులకు న్యాయం జరిగేటట్లు, నిందితులకు కఠినంగా శిక్ష పడేటట్లు చూడాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి